ChimataMusic.com

# మన జన్మ భూమి.. బంగారు భూమి!!

**చిత్రం: పాడి పంటలు (1976)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: మోదుకూరి జాన్సన్**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

మన జన్మ భూమి.. బంగారు భూమి..

పాడి పంటలతో, పసిడి రాశులతో, కళకళలాడే జనని..

మన జన్మ భూమి!!

మన జన్మ భూమి.. బంగారు భూమి..

పాడి పంటలతో, పసిడి రాశులతో, కళకళలాడే జనని..

మన జన్మ భూమి!!

మన జన్మ భూమి..

**చరణం 1:**

రైతు లేనిదే.. రాజ్యం లేదని..

ఎద్దుల గంటలు మ్రోగినప్పుడే..

నీలాకాశం నుదుటిన తిలకం నిండుగా దిద్దుకుంటుంది..

రైతు పాదమే.. రామ పాదమని.. పిల్లగాలులు పాడినంతనే..ఆ ఆ ఆ..

రైతు పాదమే రామ పాదమని పిల్లగాలులు పాడినంతనే..
అణువు అణువు అన్నపూర్ణయై ప్రేమతో పులకరిస్తుంది..

మమతల మాగాణి.. మన జనని..

మన జన్మ భూమి.. బంగారు భూమి..
పాడి పంటలతో, పసిడి రాశులతో, కళకళలాడే జనని..
మన జన్మ భూమి.. మన జన్మ భూమి!!

## చరణం 2:

నాగలితో నమస్కరించి.. పారలతో ప్రణమిల్లి..
నాగలితో నమస్కరించి.. పారలతో ప్రణమిల్లి..
గుండె గుప్పెట పట్టి.. గుప్పెడు ప్రాణం చల్లితే..

గంగ యమున గోదావరి కృష్ణలే పాలపొంగులై ప్రవహించి..
కుప్పతెప్పలుగా పురులు పొర్లగా ప్రాణం పంటగా ప్రసవించే జనని!!

మన జన్మ భూమి.. బంగారు భూమి..
పాడి పంటలతో, పసిడి రాశులతో, కళకళలాడే జనని..
మన జన్మ భూమి!!

## చరణం 3:

నల్లని రాముని.. అల్లరి కృష్ణుని..
నల్లని రాముని.. అల్లరి కృష్ణుని పాదాలతో..
చల్లబడిన నల్లరేగడ భూమీ!!

బోసు, భగత్ సింగ్, బాపు, నెహ్రు త్యాగాలతో ఊపిరి పీల్చిన భూమి!!
అల్లూరి సీతారామరాజు రక్తంతో.. వీర రక్తంతో!!

తడిసి తరించి, రత్నగర్భగా రాల కెక్కిన జనని, రతనాల గన్న జనని..

భాష ఏదైనా?? వేషమేదైనా??

భారతీయులు ఒకటేనంటూ.. బిడ్డలందరికి ఒకే బావుట నీడగనిచ్చిన జనని..

విశ్వ నివాళులందిన జననీ!!

మాతలకు మాత.. మన భరత మాత!!

మన జన్మ భూమి.. బంగారు భూమి..

పాడి పంటలతో, పసిడి రాశులతో, కళకళలాడే జనని..

మన జన్మ భూమి!!

మన జన్మ భూమి.. మన జన్మ భూమి!!